# శ్రీనివాసరావు

రచన:
పులిపాక జగన్నాథరావు

★

మహాఘనమ్మ కాలతోకూడిన కథ అని మీరు దీన్ని కొట్టివేయ వచ్చునుగాని ఇది నిజంగా జరిగిన కథ: ఇలా అని నేను మీకు హామీ ఇయ్యగలను. డబ్బుకోసం మనుష్యులు ఎన్నన్ని ఘాతుక కృత్యాల్ని చేస్తారు! ప్రతి మనిషీ ఒక్కొక్క కర్మతో పుడతాడేమో! ఎవేవో కొన్ని శక్తులు మనిషిని ఒకవిధంగా – తప్పుత్రోవన – నడవ ప్రోత్సహిస్తాయేమో! కేవలం ప్రోత్సహించటమే కాదు, ప్రోద్బల పరుస్తాయేమోకూడా. లేకబోతే చదువుకొని మంచీ చెడూ అంటే ఫలానా అని తెలిసిన శ్రీనివాసరావు అలా ప్రవర్తించట మేమిటి?

శ్రీనివాసరావు భార్య ఉత్త తెలివితక్కువ మనిషి. కొంతమంది ఆడవాళ్లు చూసినా నమ్మకుండా, పసిపిల్లవాడిలా గురకు ప్రపంచమంటే ఏమిటో ఎరగకుండా బ్రతికింది. ప్రపంచాన్ని గురించి తెలుసుకుందామన్న తలంపు కూడా ఆవిడకులేదు. అలాంటి మనుష్యులకు తాము ఎందుకు బ్రతుకుతున్నారో కూడా తెలీదు. ఫలితంగా ఆవిడకన్న పన్నెండుమంది పిల్లల్ని పెంచే బాధ్యత, కనిపెట్టిఉండే బాధ్యత చిట్టెమ్మగారిమీద పడింది.

మరి ఇక శ్రీనివాసరావులాంటి మనుష్యులకు జీవితంయొక్క ఆ ధర్మం తెలీదు. వాళ్లు తమ ఉద్రేకాలను తృప్తిపరచటంలో జీవితాన్ని గడిపివేస్తారు. ఉద్రేకాలను తృప్తిపరచటంలో వాళ్లు చాలా అత్యాచారాలను చేయటానికి కూడా వెనుదీయరు. ఇంటిసంగతీ, భార్యాబిడ్డలసంగతీ వాళ్ల అవసరాలు, వాళ్లపట్ల తన బాధ్యతలు – వీటినిగురించీ శ్రీనివాసరావు ఎన్నడూ ఏకోశానా విచారించలేదు; శ్రమపడలేదు. అతను చిట్టెమ్మగారికి చిన్నతనంలోనే పెంపుడు వచ్చాడు. చిట్టెమ్మగారికీ శ్రీనివాసరావు సొంత తల్లితండ్రులకీ చాలా దగ్గర చుట్టరికం. శ్రీనివాసరావుపన్నెండుమందిపిల్లల్ని చిట్టెమ్మగారు సొంతచేతులమీదగా పెంచిందా, ఆలాంటి తల్లికే శ్రీనివాసరావు చాతబడి చేయటానికి వెనుదీయలేదు. కారణం ఏమీలేదు, శ్రీనివాసరావులాగా, శ్రీనివాసరావు భార్యలాగా, చిట్టెమ్మగారు తెలివి తక్కువ మనిషి కాకబోవటమే! ఎప్పుడయితే కొడుకు సత్ప్రవర్తనను ఆవిడ గమనించిందో దాని ఫలితాలను ఆవిడ వెంటనే గ్రహించింది. అప్పటికప్పుడే శ్రీనివాసరావు మూడెకరాలు త్రాగుడిక్రిందా, వ్యభిచారంక్రిందా ఖర్చుచేశాడు.

శ్రీనివాసరావు చిట్టెమ్మగారిని ఆవిడ ఆస్తిని తనపేర పెట్టమని బలవంతపెట్టసాగాడు. ఆవిడ అలా ప్రాణం పోయినా చేయనన్నది. 'నా ఆస్తి ఎలాగో నీకేవస్తుంది. కాని నేను చచ్చేలోగా అది దుర్వినియోగపడటం నేను చూడలేను' అన్నది చిట్టెమ్మగారు. అప్పటినుంచి శ్రీనివాసరావుకు తల్లినిచూస్తే గొంతు పిసికి చంపేదామన్నంత కసిగా ఉండేది. చంపాలని చూశాడు. అది చిట్టెమ్మగారు కనిపెట్టింది. కాని ఆవిడ ప్రతిక్రియచేస్తే శ్రీనివాసరావుకు ఎక్కడ ఆపద వస్తుందో అని ప్రదక్షిణాలుచేస్తూ వచ్చింది. శ్రీనివాసరావుకు తల్లిమీది కసితో పాటుగా ఆవిడ దగ్గరే ఉంటున్న ఆవిడ అన్నగారిమీదకూడా కసిగా ఉండేది. అన్నగారి సహాయంతో చిట్టెమ్మ పొలమూ పుట్రా కనిపెట్టి ఉండటం శ్రీనివాసరావుకు సుతరమూ నిచ్చినట్లులేదు. ఒకరోజున చిట్టెమ్మగారి అన్నను శ్రీనివాసరావు పొడవబోయాడు. కాని ఆప్రయత్నమూ పొసగలేదు.

నాలుగురోజుల క్రిందటి వరకూ శ్రీనివాసరావు చిట్టెమ్మగారి చావుకోసం నిరీక్షిస్తూ ఉండేవాడు. అతని సొంత తల్లి తండ్రులుకూడా సుపుత్రుడితత్వం బాగా ఎరిగిఉండీ శ్రీనివాసరావు బిడ్డలికి చిట్టెమ్మగారిమీద పితూరీలు చెబుతూ వుండేవారు. కాని చిట్టెమ్మగారిని మాత్రం చూపలేను. ఆవిడ మొన్ననే చనిపోయింది. ఆవిడ చనిపోయినప్పుడు ఆవిడ అన్నగారు తప్ప ఆవిణ్ణి తలుచుకున్నవాళ్లే లేరు.

బిజలీవటి

స్త్రీలుగాని పురుషులుగాని

ఏ కారణమువల్లనైనాసరే బలహీనులైపోతే, వారు పునరారోగ్యం,— పునర్యౌవ్వనం,— పునరానందం,— పునరోత్సాహం,— యింత ఎందుకు,— పునర్జన్మకు సమానమైన బలోత్సాహములు పొందగోరినట్లయితే, "బిజలీవటి" రెండే రెండు సీసాలు వాడితే చాలు. దేహానికి వర్చస్సు నరాలకుపట్టు, కండరములకు బలము, జీవితము మీద ఆసక్తి దాని యంత అదే కలుగుతుంది. 80 మాత్రల సీసా 1 కి 5 రూపాయలు మాత్రమే. పోస్టేజి వేరు. నేడే వ్రాయండి.

**SRI SRINGARS**

**1/33. Varadarajalu Naidu St., Egmore, Madras**